331108901

ఈ ప్రపంచములో కొన్ని ఆదర్శములతో నివసించే మానవుడు వానిని ఆధ్యాత్మికతతో సమ్మిళితం గావించాలి. నిత్యము తెల్లవారి మొదలు మనం చూస్తున్నాము. పోస్టల్ పోస్టుమాన్. అతడు ఒక యింటికి ఒక కవరు యిచ్చి పోతాడు. రెండవ యింటికి వారి ఎడ్రసుకు సంబంధించిన మరొక కవరు యిచ్చి పోతాడు. ఈ విధముగా వారి వారి విలాసముల ననుసరించి ఒక్కొక్కరికి ఒక్కొక్క కవరు యిచ్చి పోతుంటాడు. ఒక యింటిలో ఆ జాబును చించి చూసి అందరు ఘొల్లున ఏడుస్తారు. రెండవ యింటిలో అందరు చూసి ఫక్కున నవ్వుతారు. ఒక యింటి వారు నవ్వటానికి, మరొక యింటి వారు ఏడవటానికి పోస్టు బంట్రోతా కారణం. కాదు. కాదు. ఆ యింటి వారికి వచ్చిన జాబు యొక్క ప్రభావమే. యీ ఏడుపుకు, ఆనందమునకు ముఖ్య కారణము. అదే విధముగా భగవంతుడు ఒక పోస్టలు బంట్రోతు. మీ మీ కర్మనుసారంగా వచ్చిన లెటర్లను సుఖము, దుఃఖము మీరనుభవిస్తారు గాని భగవంతునకు మాత్రం సంబంధము లేదు. దానివలనే 'కర్మను బండని మనుష్యలోకే' మానవుడు చేసిన మంచి చెడ్డల యొక్క కర్మ ఫలితములు అనుభవించక తప్పదు. అని భారతీయుల యొక్క నమ్మకము. కాని తమ తమ ధర్మముల యొక్క విశిష్టతను గాని, విశేతను గాని లేక విషయాన్ని గాని గుర్తించటానికి ప్రయత్నించక కేవలం భగవంతుని నిందించుచున్నారు. ఇది కేవలం అజ్ఞానము యొక్క ప్రథమ స్థానము. తన దోషములు తాను గుర్తించటానికి ప్రయత్నించక భగవంతునిపై దోషములు వేయటానికి పూనుకోటం అజ్ఞానము. నీ ఎడ్రసుకు వచ్చిన జాబు తెచ్చి యిచ్చాడు బంట్రోతు. అంతే గాని వ్రాసిన వారి యొక్క కష్ట సుఖములను నీవు తలచుకొని సుఖ దుఃఖములకు లోనవుతున్నావు.

జనని గర్భము నుండి జన్మించినప్పుడు
కంఠమాల లేవి కానరావు
మంచి ముత్యపు సరుల్ మచ్చునకును లేవు
మేల్మి బంగరు దండ మెడకు లేదు
రత్నాల హారముల్ రంజిల్లగా లేవు
పచ్చలు కెంపులు పొదగ లేదు
వజ్రాల హారముల్ వర్ధిల్లగా లేవు
గోమేధికంబులు తోడ లేవు
కలదు కలదొక్క మాల మీ కంఠమందు

331108902

పూర్వజన్మల కర్మలను పొందుపరచి
బ్రహ్మ మీకిచ్చి పంపును బరువు మాల
కర్మల నిర్ణయం చేర్చిన కంఠమాల.

కనుక ఆ మాలను మీరు ధరించి వస్తున్నారు. ఇంకొకడికి. కనుక మీరు మీకు ధరించిన హారమే. కాని మరొకరు వేసిన హారం కాదు. కనుక ఇట్టి మంచిచెడ్డలను పరిష్కారం గావించుకొను నిమిత్తమై భగవంతుని ప్రార్థించటం కర్తవ్యము. పూర్వం త్రేతాయుగములో రాక్షసులందరు ఒకవైపున, దేవతలందరు ఒకవైపున వుండి జీవిస్తూ వుండేవారు. దండకారణ్యములోను, లంకలోను రాక్షసులుండేవారు. అయోధ్య కిష్కింధలో దేవతలుండేవారు. వారు వేరుగా, వీరు వేరుగా వుండటం చేత దేవతలకు సహాయపడే నిమిత్తమై, వారి బాధలు నివారించే నిమిత్తమై రాక్షసుల బారినుండి తప్పించే నిమిత్తమై భగవంతుడు అవతరించి దేవతలకు సాయంగా నిలచి రాక్షసులతో యుద్ధము సల్పి విజయాన్ని సాధిస్తూ వచ్చారు. త్రేతాయుగములో దేవతలు వేరు, రాక్షసులు వేరుగా వుండేవారు. ద్వాపరయుగమయ్యేటప్పటికి దేవతలు రాక్షసులు ఒకే యింటిలో నివసించటానికి ప్రయత్నించారు. ఎట్లనగా దేవకీదేవి దేవతాస్వరూపము. ఆమె సోదరుడైన కంసుడు రాక్షసుడు. పాండవులు దేవతాస్వరూపులు. కౌరవులు రాక్షసస్వరూపులు. ఈ విధముగా ఒకే కుటుంబములో యీ దేవతలు రాక్షసులు కలసి జీవిస్తున్నారు. అప్పుడు భగవంతుడు యుద్ధము చేయటానికి వీలుకాదు. అందువలనే కృష్ణుడు కౌరవులకు సైన్యమిచ్చి పాండవులకు తానే కత్తి పట్టనటువంటి సారథ్యం వహించాడు. అస్త్రసన్యాసం చేశాడు. నాయనా! మీ మంచిచెడ్డలు మీకు మీరే పోరాడి విజయాన్ని సాధించుకోండి. నేను కేవలం సాక్షీభూతుడుగా వుంటాను. కలియుగము ప్రారంభమయ్యేటప్పటికి యీ దేవతలు, రాక్షసులు ఒకే దేహంలోనే వుంటూ వచ్చారు. త్రేతాయుగములో వేరు వేరు దేశములలో నివసిస్తూ వచ్చారు. ద్వాపరయుగంలో ఒకయింటిలో నివసిస్తూ వచ్చారు. కలియుగములో ఒక వంటిలో నివసిస్తూ వచ్చారు. కనుక ప్రతి మానవునియందు రాక్షసత్వము దైవత్వము రెండూ కలసి జీవిస్తూ వస్తున్నాయి. కనుక యిక్కడకూడా భగవంతుడు కేవలం సాక్షీభూతుడుగా వున్నాడు. ఎవరెవరి కర్తవ్యబలాన్ని పురస్కరించుకొని వారికి విజయాన్ని అందిస్తూ వుంటాడు.

అదే విధంగా పోస్టుమేన్ పని చేస్తుంటాడు. ఎవరెవరి ఎడ్రస్సులకు వారి లెటర్సు యిస్తూ పోతూ వుంటాడు. అతడు సాక్షీభూతుడే. ఇది మనం వ్రాసే జాబులకు ఒక నిబంధన వుంది. మనము ఎంత చక్కని వ్రాత వ్రాసి, అందమైన అక్షరాలు వ్రాసి చక్కని పేపర్లో వ్రాసి కవరులో పెట్టినా పైన ఎడ్రసు కనుక వ్రాయక పోతే అంతా వ్యర్థమై పోతుంది. అట్లుకాకుండా మన అక్షరాలు చాలా అసహ్యముగా వుండి, చూచుటకు, చదువుటకు

331108903.

విలువ కాని అక్షరాలైనా కవరుపైన ఎడ్రసు వ్రాసే అది వేరుగా అక్కడకు వెళ్ళిపోతుంది. ఇంకా కవరు పైన స్టాంపు వుండాలి. స్టాంపు అతికించి, ఎడ్రసు వ్రాసి పోస్టు చేస్తే వేయిమైళ్ళయినా, రెండు వేల మైళ్ళయినా, ఐదు వేల మైళ్ళయినా అది వెళ్ళిపోతుంది. స్టాంపు అతికించకపోతే పక్కింటికి కూడా పోయి చేరదు. ఈ స్టాంపు అంటే యేమిటి? చిత్తశుద్ధి. ఇప్పుడు యీ కాలంలో పెద్ద pure white paper clean గా వుంది. దానిని నీకిస్తే టేబులుపైన మడచి పెట్టి పేపర్ వెయిట్ దానిపైన పెడతారు. కాని 3/5 గుడ్డల నూరు రూపాయలనోటు కనుకయిస్తే, చాలా dirty గా వుంది, అది నీకిస్తే నీవేమి చేస్తావు. దానిని గోద్రెజ్ బీరువాలో పెట్టి లాక్ చేస్తావు. అంతకంటే వేయింతలు white paper యిచ్చినా నీవు లెక్క చేయలేదు. దానిని పారవేస్తున్నావు. ఈ dirty paper, ఏమేమో oil అయిపోంది, ఏమేమో లెక్కలు కూడా దానిపైన వ్రాసారు, యిలాంటి dirty paper ను తీసుకుపోయి గోద్రెజ్ లో పెట్టి లాక్ చేస్తున్నావు. వీటి విలువకు కారణమేమిటి? అదే Reserve Bank stamp వుంది. దానిపైన ఆ stamp వుండటం వలనే అంత dirty paper కు అంత విలువ వచ్చింది. దీనిపై ఆ stamp లేదు కనుక యింత పవిత్రమైనది, యింత పరిశుద్ధమైనది విశాలమైనది అయినప్పటికి విలువ లేకుండా ప్రక్కన పెడ్తున్నావు.

కనుకనే ఆళ్వార్ చెప్పారు. భగవంతుడా నా చిత్త శుద్ధితో నిన్ను పూజ చేస్తున్నాను. ఆ చిత్త శుద్ధి అనేది విలువైన స్టాంపు. ఆ ప్యూరిటీ లేకపోతే ఎన్ని చేసినా ప్రయోజనము వుండదు. ఇదే ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క పదార్థము, ఒక్కొక్క పరిస్థితి ప్రభావము పురస్కరించుకొని అది కొన్ని మంచి చెడ్డలుగా మారిపోతుంది. ఒక cup of cold water చాలా healthy గా వున్నవాడు, దాహం వేసేవానికి అందిస్తే చాలా హాయిని ఆనందాన్ని పొందుతాడు.. వానికది చాలా వుపకారము, ఆనందమును అందిస్తుంది. అదే high temp వున్న patient కు cold water యిస్తే, డాక్టరుగారు యివ్వవద్దని అడ్డు చెప్తారు. దీనివలన న్యుమోనియా రావచ్చు. ఈ cup of cold water ఒకరికి ఉపకారము చేస్తుంది, మరొకరికి అపకారం చేస్తుంది. అదే విధముగా వారి వారి పరిస్థితుల ప్రభావాన్ని చిత్తశుద్ధిని, చిత్త మాలిన్యమును పురస్కరించుకొని ఆయా ఫలితములందిస్తూ వుంటాయి. మానవుడు నేను మానవుడనని అహంకారపడటానికి ప్రయత్నిస్తున్నాడు. దేనివల్ల నీవు అహంకారపడుతున్నావు? దేనిని ఆధారం చేసుకుని నీవు అహంకారపడుతున్నావు? నీ ధనము చూసి అహంకారపడుతున్నావా? ఆ ధనము క్షణభంగురము. కదలిపోతుంది. పోనీ అందాన్ని చూసి అహంకారపడుతున్నావా? కొంత వయస్సు వచ్చాక యీ అందమంతా మంచు కరగినట్లుగా కరిగిపోతుంది. పోనీ బలం చూసి అహంకారపడుతున్నావా? తెల్లవారి పూచిన పూవు సాయంకాలం వాడిపోయినట్లుగా యిదీ వాడిపోతుంది. పోనీ నీ మేధాశక్తిని, యుక్తిని చూసి అహంకారపడుతున్నావా? నీకంటే యుక్తిగా వుంటుంది fox. కనుక దానికంటే నీవు చాలా తక్కువ వాడివే. కాని ఎక్కువ వాడివి కాదు కదా! ఇంక అహంకారము

లా పడతావు? చాలా దూరంగా ఇక్కు వరకు ప్రయాణమవుతున్నానని నీదృష్టిని చూసి నీవు అహంకార పడుతున్నావా? నీకంటె గ్రద్ద దృష్టి చాలా గొప్పది. చాలాదూరం వెడుతుంది. ఇంకదేనిని చూసి నీవు అహంకార పడుతున్నావు. కనుక మానవత్వంలో ఒక్కొక event వుంటుంది. ఆక్కడ విచక్షణా జ్ఞానం ప్రత్యేకంగా వుండాలి. ఒక పిచ్చివాడో ఏక చిన్నపిల్లవాడో ఒకయింటిలో దూరి ఏమైనా సామాను ఎత్తుకు పోతే ఆయింటివాడు పోలీసు complaint చేసి ఆపిల్లవానిని arrest చేయిస్తాడు. ఇది మానవత్వానికి విరుద్ధమైనది. అదే యింటిలో బజారుపోయి కుక్క వంటయింలో దూరి అంతా తినేసి పాత్రలంతా చిందర వందర చేసి వస్తుంది. కాని ఆ కుక్కను పోలీసులు అరెస్టు చేయటం లేదు. ఎన్ని విధములైన అల్లర్లు చేసి వచ్చినా ఆ కుక్కను ఎవ్వరూ అరెస్టు చేయరు. ఏ law దానిని శిక్షించదు. అనగా కుక్కకు అది సహజము. మానవునికే దొంగతనము చేయటం అసహజము. ఈ అసహజమైన దానిని నీవు చేశావు. కనుకనే నీకు punishment. ఇది పశువు. దానికి విచక్షణా జ్ఞానము శూన్యము. విచక్షణా జ్ఞానము లేనిది యేమి చేసినా తప్పులేదు. విచక్షణా జ్ఞానమున్న మానవుడు యేకించిత్ తప్పు చేసినా అది దోషమవుతుంది.

ఒక డాక్టరు వుంటాడు. మంచి పేరు పొందిన డాక్టరు. ఇతను ఆపరేషన్ లో చాలా ప్రఖ్యాతి పొందిన డాక్టరు. అయ్యా! నేను next monday ఫలాని టైముకి 8 గంటలకు ఆపరేషన్ చేస్తానని date fix చేస్తాడు. బంధువులంతా వస్తారు. ఆ 8 గంటలకు ఆపరేషన్ చేస్తాడు. ఆ పేషెంట్ పోతాడు. కాని పబ్లిగ్గా చెప్పియింత పని చేసినా పోలీసులు ఆడాక్టరును అరెస్టు చేయరు. అదే ఒకరోడ్డుపై కిళ్ళీకాట్ల వాళ్ళు కొట్లాడుకుంటారు. ఆకొట్లాటలో ఒక చిన్న గాయమైందంటే వెంటనే పోలీసులు వచ్చి వానిని అరెస్టు చేస్తారు. అనగా వాడు కత్తిపట్టటానికి గాని, చిన్న గాయమైనా చేయటానికి గాని రైట్ లేదు. డాక్టరుకు రైట్ వుంది. అదే విధముగా భగవంతుని అనుగ్రహం పొందటానికి రైట్ పొందాలి. ఆ రైట్ వుండినప్పుడే నీవు ఫైట్ చేయటానికైనా వీలవుతుంది.

అనన్యాశ్చింతయంతోమాం యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం.

నిరంతరము దైవ చింతన చేస్తూ, ఏ జన్మమైనా సరే no caste, no religion. ఎవరైనా సరే కాని ఏ నామముతో స్మరించినాగాని ఆ నామము ఎప్పుడూ చింతిస్తూ వుండాలి. అలాంటివారి యోగక్షేమము నేనే చూసుకుంటాను. అలాంటి అనన్య భక్తిని మనం అభివృద్ధి చేసుకోవాలి. కష్టముగాని నష్టము రానీ, ఆనంద మనుభవించనీ యేది వచ్చినా యిదంతా నీయొక్క ప్రసాదమనే భావము రావాలి.

అందువల్లనే అన్ని భగవంతునికి అర్పితము చెయ్యాలి. లోకములో అనేక ధర్మాలు వుంటున్నాయి. ఈ ధర్మములన్నిటికి ఏమి కారణం? హృదయ పరిశుద్ధతే కారణం. ఒక రూపాయికు ఎన్ని పైసలు! నూరు రూపాయలకెన్ని నయాపైసలు? పదివేల నయాపైసలు. పదివేల

నయాపైసలు నువ్వు తీసుకుని వెళ్లాలంటే ఎంత పెద్ద bundle అవుతుంది. అది మోయాలి. ఎంత కష్టమవుతుంది. దాని దాచుకోటం కూడా కష్టమే. నీవు ఆ పదివేల నయాపైసలు నాకందించు. నూరు రూపాయల నోటు తీసుకో. ఈ పదివేల నయాపైసలు, నూరు రూపాయల నోటు రెండు ఒకే value. నూరు రూపాయల నోటు దాచుకోటము easy. అది లైటుగా వుంటుంది కనుక. పదివేల నయాపైసలు వెయిట్. దాచుకోటం సాధ్యం కాదు. అది చాలా బరువు రెండు విధాలా బాధలు పెడుతుంది. కనుకనే సర్వధర్మాన్ పరిత్యజ్య నీవు అనేక ధర్మముల నే యీ పదివేల నయాపైసలు నాకిచ్చివేయి. యోగక్షేమం వహామ్యహమ్. నూరు రూపాయల నోటు నీకిస్తాను. అని భగవంతుడెంతో ప్రేమతో చెప్తే మూర్ఖులు యీ పదివేల నయాపైసలు మోసుకుని పోతుంటారు. కాని యీ రీతిగా స్పష్టంగా వుంటే నూరురూపాయల నోటును వాడు మాత్రం అంగీకరించడు. ఈ నూరు రూపాయల నోటు నీదగ్గరుంటే పదివేల నయాపైసలు నీదగ్గర వున్నట్లే. భగవంతునికి సంపూర్ణముగా అర్పితము చేస్తే అన్నీ తానే చూచుకుంటాడు. కానీ అది మానవునికి చేతకాదు. కారణమేమిటి? ఈ లౌకిక జగత్తునందు, ఈ భౌతికమైన జీవనంలో ప్రారంభమైన ఆనందాన్ని అనుభవించాలని అభిలషిస్తున్నాడు. ఈనాటి మానవుని యొక్క పరిస్థితి యేవిధంగా వున్నదంటే కారులో కూర్చుంటాడు. డ్రైవరుకు surrender అవుతాడు. హాయిగా నిద్రపోతాడు. వాడు ఎక్కడకు తీసుకుపోతాడో, ఎలా పోతాడో తెలీదు. పూర్తిగా వానికే surrender. నాయనా! మంచిగా తీసుకుపో అంటాడు. కూర్చుంటాడు. night నిద్రపోయేముందు ఘూర్ఖాకు surrender అవుతాడు. తలుపు వేసుకుని చక్కగా పడుకుంటాడు. ఒక ఘూర్ఖాకు surrender అవుతున్నాడు. ఒక driver కు surrender అవుతున్నాడు. మంచి విలువైన వస్త్రమైనా చాకలివానికి వేసి వానికి surrender చేస్తున్నాడు. ఒరేయి మంచిగా వుతుక్కొని రారా అంటాడు. కాని భగవంతునికి surrender కావటానికి ముందుకు రావటంలేదు. ఇదే ప్రాకృతమైన మహత్తరమైన శక్తి ప్రేరేపిస్తున్నది. చూశారా! లోకములో ప్రతి చిన్నవిషయములో మనము విచారణ చేస్తే ఎంత తక్కువ స్థాయికి దిగజారిపోతున్నామో. మానవుడు, మానవుడు అనుకుంటున్నాము. దీనిని బట్టి నీవు అహంకారపడుతున్నావు.

ఈ విచక్షణా జ్ఞానంలో ఎవరు మనకు రక్షకులు? ఎవరు మనకు శిక్షకులు? నేనెవరు? తానెవరు? నేను అనేది ఎక్కడనుండి వచ్చింది? తాను లేకపోతే నేనెక్కడ? ఈ విధమైన విచారణ చేయటానికి యేమాత్రం పూనుకోటంలేదు. మానవత్వములో విజ్ఞానము క్షీణించి ప్రాకృత సుఖములనే ఆధారం చేసుకుని ఈ జగత్తులో కాలాన్ని గడుపుతున్నారు: ఇది మానవత్వానికి సరియైన లక్షణం కాదు. నీవు జీవించవలసినదే. కోరికలు కోరుకోవలసిందే! యోగక్షేమాన్ని ఆశించవలసిందే! ఇవన్నీ తప్పులు కావు. ఏ రీతియే విధముగా ఆశించాలి. దానికి తగినట్లుగా మనం విచారణ చెయ్యాలి. దానికి విరుద్ధంగా మనం ప్రవర్తించినప్పుడు మానవత్వమే క్షీణించిపోతుంది. మనము

ఒక పండు తింటాము. ఆ పండు సరియైన రుచి లేకుంటే మనం ఏమి చేస్తాము. బయట పారవేస్తాము. మంచిగా వుంటే లోపలకు పంపిస్తాము. అదే విధముగా ఈ సమాజమునందు కూడా సమాజమునకు తగిన రీతిగా నీవు వుంటే ఆ సమాజము కూడా నిన్ను గౌరవిస్తుంది. ఆ సమాజమునకు తగినట్లుగా నీవు ప్రవర్తించకపోతే ఆ సమాజం నుండి నిన్ను దూరము చేస్తుంది. కనుక మానవునికి ఈ సొసైటీలో తాను ఏ విధమైన ప్రవర్తనలో జీవించాలనే సత్యాన్ని గుర్తించాలి. కనుక సమాజం లేకుండా మన మొక్క క్షణమైనా జీవించలేము. ఈ సమాజములో మనం జీవిస్తున్నాము. సమాజ పౌరునిగా మనం బ్రతుకుతున్నాము. కనుక మనం ఈ మానవత్వాన్ని చక్కగా పోషించుకోటానికి ప్రయత్నించాలి. భగవంతుడు సాక్షీభూతుడే కాని వారికి ఆగ్రహం కాని అనుగ్రహం కాని రెండూ లేవు. రెండూ అందించేవాడు భగవంతుడు. ఒకటి వుంటున్నది ప్రత్యేకంగా అతనికి. అదే grace marks అంటారు చూడండి. అలా అతను ఏదైనా చేయవచ్చును. చూడండి మన Andhra Pradesh లో Chief Minister grace marks అని కొన్ని వున్నాయి. వైస్ ఛాన్సలర్ గ్రేస్ మార్కులని కొన్ని వున్నాయి. ఇంక చదవనక్కరలేదు. అన్ని గ్రేస్ మార్కులే. ఈ విధంగా కాదు దైవత్వంలో వుండేది. తన ప్రవర్తన పురస్కరించుకొని grace వస్తుంది. భగవంతుడు ఆగ్రహించినట్లుగా నటిస్తాడు. కానీ ఆగ్రహము కూడను అనుగ్రహమే. వర్షం కురుస్తూ వుంటుంది వర్షములో వడగళ్లు పడతాయి. ఆ వడగళ్లు చాలా బాధపెడతాయి. అది కూడా వాటరే. చూశారా. ఆ మాటలు, పనులు కొంచెం కఠినంగా వుంటాయిగాని. అది సరే. కనుక దైవానుగ్రహమనేది ఆగ్రహములో కూడను అనుగ్రహమే వుంటుంది. కనుక మానవుడు చేసే ప్రయత్నములు సాధనలు పురస్కరించుకొని grace అనేది special గా వుంటుంది.

మీకందరికి తెలుసు. మార్కండేయునకు భగవంతుడే 16 ఏళ్లు సత్పుత్రుడుగా జీవించమని వరమిచ్చాడు. మార్కండేయుడు చింతించాడు. నా జీవితము 16 సంవత్సరములు మాత్రమే. నేను సత్పుత్రునిగా బ్రతకాలి అనే దృఢ శ్రమముతో, ఈ సన్మార్గము, సద్భావములు, సదాచారములు, సద్గుణములు ఏ విధంగా అలవడతాయి. మహా గుణవంతుడు భగవంతుడొక్కడే. కనుక అతనినే ఆశ్రయిస్తే అతను నాకనుగ్రహిస్తాడు. బిచ్చగాని దగ్గరకు పోయి నాకు భిక్షము వేయమంటే వాడు ఏమి వేస్తాడు. కుమ్మరింటికి పోయి వెచ్చాలు కావాలంటే ఏమి వేస్తాడు. వాని దగ్గర వుండేవి పట్టి కుండలే. కనుక గుణవంతుని పోయి ఆశ్రయించినప్పుడు ఆ గుణములు మనకు అందించటానికి వీలవుతుంది. ఈ discrimination మొట్టమొదట ఉపయోగపెట్టాడు మార్కండేయులు. మాకు నీవు తప్ప అన్యము లేదు. అప్పుడు పోయి ఈశ్వరుని ప్రార్థించాడు. తనే ఇచ్చాడు ఈ పదహారు సంవత్సరములు కూడా. ఆ మార్కండేయుడు చేసిన సాధనలు పురస్కరించుకొని, ఉత్తమమైన చిత్తము నాధారము చేసుకొని తిరిగి చిరంజీవిగా తానే మార్చాడు. అదే grace marks. భగవంతుని యొక్క సంకల్పము మార్చటానికి వీలౌను

తాను ఇచ్చిన వరము తప్పించటానికి వీలు కాదు. ఎవరికి. కనుక కర్మ తప్పించుకోటానికి వీలు కాదని భావించుకోవచ్చు. కానీ ఒక్క భగవంతునికే ఇది సాధ్యము. అట్టి grace ను మనము సంపాయించుకోటానికి తగిన కృషి చెయ్యాలి.

ఈనాడు యేమి చేస్తున్నాము? అయ్యో నేను పూజ చేస్తున్నాను. నేను యింత చింతిస్తున్నాను. నేను ప్రేమిస్తున్నాను. అని తనకు తాను మాత్రమే వర్ణించుకుంటూ measure చేసుకుంటున్నాడు. నా యొక్క దానిని నేను measure చేసుకుంటున్నాను. దానికాక reason వుంటున్నది. కాని భగవంతుని ప్రేమించటం దాంట్లో beyond reason. ఆ reasons ఇక్కడంతా పనికిరావు. ఎట్లా వుందంటే ఒకపద్యము వుంటున్నది.

అక్కరకు రాని చుట్టము
మ్రొక్కిన వరమని వేల్పు మోహరమునతా
నెక్కిన బారని గుఱ్ఱము
గ్రక్కున విడువంగవలయు గదరా సుమతీ!

అన్నారు. మ్రొక్కితే వరమీయని దైవము, ఎక్కితే పరుగెత్తని గుఱ్ఱము, కష్టములో ఆదుకొనని బంధుత్వము గ్రక్కున విడువమన్నారు. ఎవరికి చెప్పివుండేది ఇది. అది మనము యోచించటం లేదు. వారు వచ్చి నన్ను ఆదుకోలేదే అని బాధపడతాము. మంచిగా డబ్బిచ్చి గుఱ్ఱాన్ని తెచ్చుకుంటే గుఱ్ఱముపైన ఎక్కితే ఇది పరుగెత్తటం లేదే అని దానిని కొడతాం. కట్టకడపటికి చెప్పాడు. సుమతి. మంచి మనసు కలవానికి యీ మూడు పని చేస్తాయి. మంచి మనసు కలిగినటువంటి వాడు తను చేసేటువంటివి ఏ పనులు మంచి పనులా చెడ్డ పనులా అని తెలుసుకుంటాడు. చెడ్డ పనులు చేసి బంధువులు నాకు సహాయము చేయలేదంటే వాడు అడగలేదు. మంచి మనసు కలవారు సవారి తెలియకుండా గుఱ్ఱాన్ని ఎక్కరు. మంచి మనస్సు కలవాడు భగవంతుడు నన్ను శిక్ష వేస్తున్నాడే అని అతనిని వదలిపెట్టడు. మంచి మనసు కలవాడు దైవమును యేనాడు వదలడు. మంచి మనసు కలవాడు సవారి తెలియకుండా గుఱ్ఱమును ఎక్కడు. మంచి బుద్ధి గలవాడు చెడ్డపని చేసి బంధువులంతా సహాయము చేయలేదని వారిని విసర్జించరు. మొట్టమొదట మంచి మనస్సును మానవుడు పెట్టుకోవాలి. సు-మ-తి- మంచి మనస్సు. కుమతి కాదు. కనుక ఆ మంచి మనస్సు తెచ్చుకోటానికే దైవత్వమును కొంతవరకు ఆశ్రయించాలి. భగవంతుడు ఎప్పుడూ కూడా సాక్షీభూతముగా వుంటాడు.

ఒక్కొక్క తూరి మనకేమైనా letter వచ్చిందంటే లేక టెలిగ్రాము వచ్చిందంటే చెడ్డ టెలిగ్రాము వచ్చింది. ఆ post man తో మరు మంచి సంబంధము పెట్టుకుంటే మంచిగా వచ్చి ఆ చెడ్డది కూడనూ మంచి మాటలతో బోధిస్తాడు. అట్లాకాకుండా

మీకు జాబు వచ్చింది. అని యిస్తే మీరు ఘనాల్లమని ఏడుస్తారు.. టెలిగ్రాము యిచ్చేసార్
కనుక్కోండి టెలిఫోను చేసి తెలుసుకోండి. idea వాడు యిస్తాడు. అదే విధముగా
దైవము తగిన సలహాలు యిస్తూ వుంటారు. ఇది చేయటము నీకు చాలా తప్పు. నీలో
మైండు లోనే దానిని సత్యమని భావించుకొని దానిని ప్రవర్తిస్తున్నావు. ఎవరిది వారికి
correct గానే వుంటుంది. కాని God correct చేస్తూ వుంటాడు. అతని చేతికి యిస్తే
నీ సరియైన రీతిగా యిస్తాడు. కనుక నీ అంత నీవే నిర్ణయించుకోకూడదు. దైవార్పిత మనే
భావముతో మనం జీవించటానికి ప్రయత్నించాలి. ఒక చిన్న ఉదాహరణము. రాముని
తో లక్ష్మణుడు బయలుదేరి వెళ్ళాడు. రామునికి మాత్రమే మూడు ఆజ్ఞలు యిచ్చాడు.
కైకకు యిచ్చిన వరము కోసము 14 ఏండ్లు అరణ్యములో వుండాలి. నారవస్త్రములు ధ
రించి వెళ్ళాలి అడవికి. కాని లక్ష్మణునకు యీ విధమైన నిబంధనలు యేమి లేవు.
అతను యేదుస్తులైనా వేసుకోవచ్చును. ఇష్టము వుంటే పోవచ్చు లేక వుండవచ్చు.
కానీ రామునిపైన వుండే ప్రేమ చేత రాముడు లేని అయోధ్య నాకు కేవలము అరణ్యమే
అనుకున్నాడు. రామునితో వుంటే అరణ్యమే నాకు అయోధ్య అనుకున్నాడు. రాముడు
నారవస్త్రములు ధరించుకుంటే తాను పట్టు వస్త్రములు ధరించి పోతాడా పోడు. ఆస్వా
మికి యే మార్గమో నాకు అదే మార్గము అనుకున్నాడు. రాముడు ఏ విధంగా వుంటే
నేను అదే విధంగా పోవాలి. అతని యిష్టాన్ని నేను అనుసరించాలి. రాముడు అంగీక
రించలేదు. నమస్కారము చేశాడు. అన్నా నీవు లేని బ్రతుకు నాకక్కరలేదు. అన్నాడు
నాకు యిల్లాలు వుంది. నాకు రాజ్యము వుంది. నాకు పిల్లలు వున్నారు. కానీ నాకు నీవే నా సర్వ
స్వము. కనుక. నేవెంటవస్తాను. నీవు అంగీకరించకుండా పోయిన ప్రాణము విడుస్తా
నుగాని నేను అయోధ్యలో వుండను. దానిని పురస్కరించుకొని రాముడు అనుమ
తించాడు. చిత్రకూట పర్వతముపైన దిగారు. ఎన్నడూ నడవని రాజకుమార్తె సీత
నడచి నడచి అలసిపోయారు. రాముడు లక్ష్మణుని పిలిచాడు. సోదరా! సీత అలసి
పోయినట్లుగా వుంది. పర్ణశాల నిర్మించు ఆమె విశ్రాంతి తీసుకుంటుంది. లక్ష్మణుడు
అడిగాడు. అన్నా ఎక్కడ నిర్మించాలి. నీకు ఎక్కడ యిష్టమో అక్కడ నిర్మించు అన్నాడు.
ఒక్కసారి కూలిపోయాడు లక్ష్మణుడు. నేనెంత పాపము చేశాను అని తలకొట్టుకు
న్నాడు. ఆశ్చర్యపడింది సీత. ఏమన్నాడు రాముడు. ఏమి చెప్పలేదే నిను. 'యిష్టమైన
చోట నీవు నిర్మించమన్నాడే గాని నీవు ఎందుకింత బాధపడుతున్నావు లక్ష్మణా'. అని
అడిగింది. ఈ మాట చాలదా! నాకు యిష్టము వుంటుందా! నాకు యిష్టమే లేదు. నీ
యిష్టమే నా యిష్టము. కాబట్టి నాకొక యిష్టమున్నదని రాముని నోటినుండి వచ్చిం
దంటే నేను ఎంత పాపము చేశానో. నేను ఏ రీతిగా శరణార్థిని అవుతాను. నాకు యి
ష్టము వుంటే శరణాగతే కాదు. నాకు యిష్టము లేదు. నీ యిష్టమే నా యిష్టము. ఆ భావ
మును పురస్కరించుకొని రాముడు దగ్గరకు పిలిచి లక్ష్మణా పారవాల్లై పోయింది. తప్పు

నాది. నన్ను క్షమించమని కోరాడు. అంత భగవత్ భక్తుని తత్వము చక్కగా తెలుసుకున్న భగవంతుడు తప్పక దాసే వశమై పోతాడు.

ఎక్కడ అహంకారము, ఆడంబరము వుంటుందో అక్కడ తాను కూడ అదే విధముగా వుంటాడు. కనుక యద్భావం తద్భవతి. ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన అంత మాత్రమే నేను అన్నాడు అన్నమాచార్య. కనుక నీ తలంపు మీద ఆధారపడి వుంటున్నది గాని భగవంతుని యొక్క సంకల్పము పైన కాదు. ప్రపంచమంతా నిలువుటద్దము వంటిది. నిలువుటద్దము ముందు నాలుగు తూర్లు యిట్లా అను అది కూడా అంటుంది. నీవు నిలువుటద్దము ముందు పోయి నమస్కారము చేయి నమస్కారము తిరిగి నీకే అందిస్తుంది. కనుక ప్రపంచమనే అద్దము లోపల నీవు యేమి చేస్తున్నావో అది Rebound reflection. నీవి నీకే వస్తున్నాయి. నీవు మంచిని చేసి, మంచిని చూచి, మంచిని తలచి, మంచిని చెప్పి మంచిగా వుండు. ఇదే మానవత్వానికి సరైన అర్థము. ఈ విధమైన శరణాగతి తత్వము లోపల మానవత్వము కొంత వరకు అధికారముంటుందాది. ఇతో యేది చేసినా సర్వకర్త భగవత్ ప్రీత్యర్థము అనే భావములో చేయి. అట్లా కాకుండా మంచి జరిగింది అది నా శక్తి ప్రభావము, చెడిపోయింది అది దేవునిది. తెలిసిలో చెప్పుతూ వుంటారు. పెళ్లి పందిరి వేస్తున్నాడు లోభి. సరిదానికి కట్టటానికి త్రాడు పెద్ద పెద్దవైతే ఖర్చవుతుందని చిన్న చిన్న త్రాళ్లతో కట్టించాడు. చాలా చిన్న చిన్న త్రాళ్లతో పెండలు కట్టారు. గాలి వచ్చింది. అది పడిపోయింది. ఈ పెండలు పడిపోయింది. పంచాంగము వానిని పడగొట్టరా అన్నాడుట. పంచాంగము వానిది తప్పయిపోయింది. ముహూర్తము పెట్టింది తప్పైపోయింది. తల్లి బిడ్డ మీద ప్రేమతో బిడ్డను ముద్దుపెట్టుకోవాలని బిడ్డను కొరికేస్తే. కనుక బిడ్డను ముద్దుపెట్టుకోటానికి ప్రమాదము కలగకుండా వుండే రీతిగా చూచుకోవాలి. అదే విధముగా శ్రమ కలిగించేది, బాధ కలిగించేది ప్రేమ ఎట్లా అవుతుంది. I Love I Love అని గ్రామఫోను ప్లేటులా తిపిటోషను చేస్తే ఏమి లాభము. ప్రాక్టికల్‌లో నిరూపించాలి. లేకపోతే నిరుపయోగమై పోతుంది. గ్రామఫోను ప్లేటు లోపల ఒకామె ఏడుస్తూ పాడుతుంది. కానీ వినేవానికి కూడా కండ్లలో నీరు వస్తుంది. కాని గ్రామఫోను ప్లేటు ఏడ్వదు. ఆదేరీతిగా మన ప్రేమ కూడను I Love అంటే బయట మాత్రము గ్రామఫోను మాదిరి. దీనికి యే మాత్రము Love లేదు. Practical లో చూపించాలి. అప్పుడే మానవత్వము చక్కగా తగిన ఆదర్శము నందిస్తుంది.

కనుక విద్యార్థులు స్వామి మమ్ములను శిక్షిస్తున్నాడని గాని, అనుగ్రహించాడని గాని, అనుగ్రహించాడని గాని మీరు యే విధముగా చింతించరాదు. మీ దోషాలను మీరు తెలుసుకోటానికి, ఆ దోషములు లేకుండా వుండటానికి మీరు చూచుకోండి. ఈ పిచ్చి గుణాలు నాలో లేవు. ఎప్పుడూ నాది ప్రేమ ఒక్కటే. ఇది reaction. మీదానిని బట్టి నేను ఆ action చేయవలసి వస్తుంది. ఆ reaction కు మీరే కారకులు.

మీ action చక్కగా వుంటే reaction చక్కగా వుంటుంది. మొట్టమొదట మీ action సరైన రీతిలో వుంచుకోవాలి. మీ thoughts సరైన దాంట్లో పెట్టి దిద్దుకోండి. ప్రతిదానికి మన దుఃఖమునకు, మన ఆనందమునకు అన్నింటికి మూలకారణము మన మనస్సే. అలా కూడను reflection of inner being. లోపలి దానియొక్క reflection ఇదంతా. కనుక మీ గిల్టీ కాంక్షను కంట్రోలు చేసుకోండి. దేశ కాల పాత్ర స్వభావములను పురస్కరించుకొని స్వామి అందిస్తుంటాడు అప్పటికప్పుడు. ప్రతిదానికి ఒక్కొక్క కారణము వుండాలి. కారణము లేని కార్యము స్వామి చేయడు. స్వామి చేసిన దానికి reason ఏమి వుందని మీరు యోచించాలి. మీరు దానిని చూడటం లేదు. అదే పెద్ద పొరపాటు. ఎప్పుడు స్వామిలో దయ ప్రేమ రెండూ కూడను సమ్మిళితమై వుంటున్నాయి. మీ thoughts యొక్క reactions మీకు ఏ విధమైన పొరపాటు మార్గమును చూపిస్తున్నాయి. భగవంతుడు ఒక దోబీ. clean చేయటమే ఆతని యొక్క పని. అద్దము ఏమి చెబుతుంది. నీ reflection చూపుతుంది. నీ రూపము సరిగా లేకుండా పోయి అద్దములో చూసుకొని అద్దము పగలకొడితే. నీ భావమును చూపిందిగాని దాని తప్పు ఏమీ లేదు. తన దానిని తాను చక్కచేసుకోటం మానుకొని అద్దమును పగలగొట్టటమే ఈనాడు. భగవంతుడు విశేషమైన, అమూల్యమైన gift ఇచ్చాడు. బుద్ధి అనే అద్దము మీకందించాడు. నీ ముఖము నీవు చూసుకో. నీవు ఘోరంగా వుంటున్నావా శాంతముగా వుంటున్నావా, ఆనందంగా వుంటున్నావా అని నీవు దాన్ని చూసుకుంటూ రావాలి. అట్లా చూసుకోకుండా భగవంతుడిచ్చిన బుద్ధిని ఇంకొకరి ముఖముపైన పెడితే వారి ముఖము కనబడుతుందిగాని నీ ముఖము ఎట్లా కనుపిస్తుంది. ఇతరుల దోషములను వెతుకుతూ వస్తున్నారు. ఆవిధముగా ఇతరుల ముఖము కనుపిస్తున్నాది. ఇతరుల ముఖముపై పెట్టవద్దు ఆ బుద్ధి అనే అద్దమును. నీ ముఖముపైనే పెట్టు. అప్పుడు నీ దోషము నీకు కనుపిస్తుంది. అప్పుడు నిన్ను నీవు శుభ్రము చేసుకోవచ్చు. కనుక మొట్టమొదట నీ దోషములు నీవు వెతకటానికి ప్రయత్నించు. పరుల దోషము వెతుకుటే పాడు బుద్ధి. నీ దోషములను నీవు చూసుకో. జీసస్ కూడా చెప్పాడు. ఇతరుల కంటిలో వున్న చిన్న కణము కనుపిస్తున్నాదే నీకు నీ కంటిలో వున్న పెద్ద గుండు నీకు కనుపించటము లేదు. తెలుగులో కూడా చెబుతారు. తన ఆకులో గాడిదలు పడి భోజనము తింటే కనుపించలేదట ఇతర ఆకులో ఈగ మాత్రం కనుపించిందట. ఆవిధంగా వుండకూడదు. మన దోషాన్ని మనం వెతుక్కొని సరిచూసుకోవాలి. అంతేగాని పరుల దోషములను వెతకకూడదు. మన హృదయము మనము పరిశుద్ధము చేసుకోటానికి చూసుకోవాలి.

ఉదాహరణ పిల్లలకు. నీ ఏదైనా పాత వస్త్రమో dirty గా వున్న వస్త్రమో వేసుకొని ఇంట్లో నీవు శుభ్రము చేసుకుంటూ వుంటావు. ఎవరైనా ఇంటికి వస్తే తక్షణము లోపలికి పోయి dress మార్చుకొని చక్కగా clean గా ఇంకొక dress వేసుకొని

వస్తావు. dirty గావుంటుంటే నీవు సరైన స్థితిలో లేకపోతే friends చూస్తేనే నకు యింత అవమానమవుతుంది. అనుకున్నప్పుడు నీ dirty మనస్సుతో వున్నప్పుడు ఆ మనస్సు భగవంతుడు చూస్తాడని భయమెందుకు రాకూడదు. నీవు ఎక్కడైనా ట్రైనులో కూర్చోవాలంటే waste paper లేక ఏదో ఒకటి క్రింద వేసుకుని కూర్చుంటావు. ఎందుకు నీకేమాత్రం dust కాకూడదు. నీవు కూర్చుని వుండాలంటేనే యింత పరిశుద్ధమును కోరుతున్నావే భగవంతుడు నీహృదయములో కూర్చోవాలంటే అక్కడ శుభ్రముగా వుండవద్దా. భగవంతుడు నీహృదయంలో కూర్చోవాలంటే మొట్టమొదట అది శుభ్రం చెయ్యాలి. అప్పుడు అక్కడ వచ్చి కూర్చుంటారు. మైసూరు మహారాజుకు రాజ్యమంతా తనదే. రాజ్యమంతా నాదేనని డ్రైనేజీ వాటర్ లో కూర్చుంటాడా. తాను కూర్చునే సింహాసనము వేరేగా వుంటున్నది. కాబట్టి అందరి హృదయాలు భగవంతునివే. అందరి హృదయాలు నావే యని dirty హృదయంలో కూర్చోడు. ఎక్కడ పరిశుద్ధముగా వుంటుందో అక్కడ కూర్చుంటాడు. ఎక్కడ pure hearts వుంటాయో అక్కడ కూర్చుంటాడు. మ్యూజికల్-చైర్ లాగ కూర్చోడు. అందరి హృదయాలలో కూడా కుర్చుంటాడు. ఎట్లా ఒక వేయి పాత్రలంతా నీటిలో నింపి పెట్టాము. కాని పైన ఒకే చంద్రుడు వున్నాడు. అన్ని పాత్రలలోను కనబడుయున్నాడు. అన్ని చంద్రులున్నాయా? ఒకే చంద్రుడు. అదే రీతిగా యీ దేహాలయా కుండల వంటివి. మైండ్ అనే జలము అక్కడ వుంటున్నాది. ఆత్మ అనే తత్వము అన్నింటిలోనూ వుంటున్నాది. కాని dirty water లో సరిగా కనుపించటం లేదు. యీ వేవరింగ్ లా వుంటుంది. చూడండి దాంట్లో కదులుతున్నట్లుగా కనుపిస్తుంది. Pure and steady గా వుండే దాంట్లో steady గా వుంటుంది. dirty water తమోగుణము. చలించే మనస్సు రజోగుణము. clean water సాత్విక గుణము. అక్కడ మన ప్రతిబింబము చక్కగా కనుపిస్తుంది.

చూశారా! మీకు స్వామి ప్రత్యక్షంగా, పవిత్రముగా కనపడాలంటే clean గా వుండాలి. Jumps bumps లేకుండా చూసుకోండి. waves వస్తుంటాయి. waves ఏమాత్రం చోటు యివ్వకూడదు. waves అంతా కలసి ocean అయి పోతుంది. సంసారం సాగరం విషం. ఒక నామములో వుంటే steady గా వుంటుంది. భగవదర్పితముగా నీకర్తవ్యము నీవు చేయి. నీ duty నీవు చేసుకో. ఆఫీసుకు పోవద్దని చెప్పను. అన్నం తినవద్దని చెప్పను. dress వేసుకోవద్దని చెప్పను. మంచిగా భుజించండి. ఆఫీసుకు పొండి. మంచిగా సంపాయించండి. కాని భగవంతునికి మరువకండి. Do your duty sincerely. అదే స్వామి కోరేది. honesty గా పని చేయి. ఎవరు యేమన్నా నీవు భయపడ వద్దు. ఎంత ఎలాంటి విచిత్రమైన పరిస్థితులు వచ్చియీ ఏడ్చుకుంటూ వచ్చింది. చెప్పాను don't worry. యిదంతా mental fear. స్వామి వున్నాడు ధైర్యంగా fight చెయ్యి. అన్నాను. ఉద్యోగము వద్దు రిజైన్ చేస్తానంది. వద్దు వద్దు. దీంతో మనం పోరాడాలి. fight to the end finish the game. ఆమెకు

పై విశ్వాసములోనే పోయి చేరింది. ఒక్క ఆడ మనిషి. కొన్ని వేల మంది మగ పిల్లలు చదు
వ్వుకున్నారు. ఏమి చేస్తుందామె. దుర్మార్గము, దుష్టులైన వారి మధ్యలో వుంది ద్రౌపది వలె.
ఎంత మంది వుంటే యేమి? ఎన్ని కుక్కలు చేరినా ఒక్క సింహానికి సమానమవుతుందా
పురుష సింహము వున్నట్లు కృష్ణుడు వున్నాడు. కుక్కలంతా ఎలా వుంటాయి. ఆ విధంగా
జయించుకుని వచ్చిందామె. ఒక సారి Teachers conference జరిపింది. ఆమె డైరె
క్టరుగా వున్నప్పుడు కర్ణాటకలో teachers అంతా వచ్చారు. నా పేరు ఎక్కడ ఎప్పుడు
చెప్పకండి ఎందుకంటె అన్ని రకాలుగా వుంటారు టీచర్స్. యోగులు, భోగులు, విరాగులు
వైరాగులు అందరూ వుంటుంటారు అక్కడ. నాస్తికులు, ఆస్తికులు, యాస్తికులు అందరు
వుంటుంటారు. ఆట చర్చలో. చెప్పాను. ఎడ్రస్సు చేయి స్వామి అన్నాయట్లా అని చెప్పవద్దు.
చెప్పింది. నా విశ్వాసమును నేను గట్టిగా చెబుతాను నేను భయపడనని He is my
Sai Govinda. నేను ఎవరికోసం భయపడను. భయపడితే భక్తే కాదు. భయ పడితే
భక్తి వుండదు. ఎవరైనా అనుకోనీ నా భక్తి నాది. నాకు మైండ్ వుంది. నాకు intellect
వుంది. నాకు desire వుంది. నా desire నేను follow చేస్తాను. నా mind నేను follow
చేస్తాను. ఇంకొరి mind follow చేయను. గట్టిగా చెప్పింది. ఆ టీచర్సంతా సంతోషిం
చారు. తరువాత చెప్పారు. ఇంకో conference పెట్టమని అడిగారు వాళ్లు. ఆ కాన్ఫరె
న్సు ఆమెను అన్ని విధములా రక్షిస్తూ వచ్చింది. ఇక్కడ ఇంచి ఇంచికి క్షణ క్షణానికి
ఎవరైనా పోయినా ధార్వార్, హుబ్లి అక్కడ అంతా చెబుతారు సార్ పోవద్దండి బాబు అని
చెబుతారు. నా సాయి గోవిందుడు నా వెంట వున్నాడు నేను పోతాను. అందరిని పిలిచి
strike కారణం ఏమిటి చెప్పండి. ఈ మగ ధీరులంతా వున్నారు. ఎవరు వారే. మగవారు
ఆడ బుద్ధులు వారివి. ఆమె ఆడది గాని మగవాని బుద్ధులు. ఆ విధముగా సాధించుకుని
వచ్చింది. రూపాల బట్టి కాదు స్త్రీ పురుషులు. అందరు ఒకటే. ఒక girls college లో
ఒక డ్రామా వేస్తారు. రాజు కూడను అమ్మాయే వేస్తుంది. మినిస్టరు కూడా అమ్మాయే వేస్తుం
ది. అందరూ అమ్మాయిలే వేస్తారు. కాని stage మాత్రమే అక్కడ రాజా రాణే. తెరవెనుక
అందరు రాణులే. అందరు ఆత్మ స్వరూపులే. ఉపాధి భేదములు పురస్కరించుకొని స్త్రీ పురు
షులుగాని అందరు ప్రకృతి యొక్క స్వరూపములే. ఏడుపు వస్తే వారు ఏడుస్తారు వీరూ ఏడు
స్తారు. ఆకలి వేస్తే వారు తింటారు. వీరూ తింటారు. కోపము వస్తే ఆయన కొప్పడతారు. ఈ
మె కోప్పడుతుంది. difference ఏమిటి? అందరికి weakness వుంది. అందరు అబ
లలే. ఎవరు బలులు లేరిక్కడ. బలుడు ఒక్కడే. అతనే భగవంతుడు. కాబట్టి సర్వబల
ములు అనుగ్రహించే స్వరూపుని ప్రార్థించండి. బుద్ధిబలము, భుజ బలము, జ్ఞానబలము
వైరాగ్యబలము, సర్వబలములు అక్కడే వుంటున్నాయి. అందువల్లే ఈశ్వర అన్నారు. ఈశ్వర
అనగా సకలైశ్వర్య స్వరూపుడు. అన్నిబలములు అతనిలో వున్నాయి. కనుక భగవంతుని ప్రా
ర్థించి మీ బాధలు నివారణ చేసుకొని శాంతి సౌఖ్యాలతో సంతోషంగా జీవించండి.